
# అంతా అంతే!



* రచన: "మెడికో సత్య" *

అనంతమయిన సృష్టిలో మనిషిది అత్యున్నత స్థానం. అందుక్కారణం అతనిలోని మానవత్వం. అది మాయమయిన క్షణంలో మన మెవరం? ధైర్యంగా! నిజాయితీగా ఒక్కసారి తలిస్తే—పశువులం. నిజం. దీనికి మనం అనుకునే పెద్ద-చిన్న, పండిత-పామరులాంటి వాటికి సంబంధం లేదు.

నిష్కల్మషంగా నిస్వార్థంగా బ్రతకనిస్తే స్వర్గంలో సీట్లు చాలవేమో. భగవంతుడు మనిషి చేత కొన్ని తప్పుల్ని చేయిస్తుంటాడేమో. లేకపోతే ఈపాటికి యమధర్మరాజు పోస్టుకి పుష్టింగొచ్చి వుండును.

మూర్తిగారు పెరట్లో మొక్కల మధ్య తిరుగుతున్నారు. నీళ్ళు పోయటం అయింది. చిన్న వెదురు ముక్క తీసికొని బెండ మొక్కల్ని పట్టి ప్రాకులాడుతున్న గొంగళీలని కింపై పెట్టి మట్టిలో కలుపుతున్నారు. జీవహింస పాపమే అయినా, ఆత్మరక్షణ కోసం, అంటే, స్వంత ఆత్మతో సమానంగా చూసుకుంటున్న మొక్కల కోసం ఆపాటి జీవహింస కాదని ఆయన వాదన. మొక్కలంటే ఆయనకి పిచ్చి

చిన్నప్పుడు వీధిలో మొలిచిన మిరప, టమాటా మొక్కల్ని తెచ్చి నూతిగట్టు ప్రక్కన నాటే వాడు చిన్నమూర్తి. ఒసారి వాళ్ళ బామ్మ పిల్చి, "ఒరేవ్. నాయనా, నువ్వు నాటిన దానిమ్మ రెండు సంవత్సరాలయినా కాయలు కాయటం లేదెందుకో తెలుసా! సారం చాలక. నీ గోళ్ళు దాని మొదట్లో పాతిపెడితే యిహ చూసుకో..." అని అంది. గోళ్ళు తీయించు కోనని గోల చేస్తున్న మూర్తి బామ్మ మాట వెంటనే పాటించేశాడు. కొద్ది రోజులకి దానిమ్మకాయలు కాశాయ్. కాని అది మూర్తి వేసిన గోళ్ళ ఎరువు మహత్యం కాదు—చెట్టు ముదిరి కాయలు కాసే వయసొచ్చింది కాబట్టి! అంతే! యిది జ్ఞాపకం వచ్చినప్పుడల్లా నవ్వుకుంటూ ఉంటారాయన. అప్పుడెదురుగా యెవరైనా వుంటే నవ్విస్తూ చెబుతారు.

మూర్తిగారు చేసే వుద్యోగం మెడికల్ రిప్రజెంటేటివ్. నెలలో ఎక్కువ భాగం లోకం మీద తిరగటమే, కాని ఆ లొకాలిటీలో ఆయన్ని డాక్టరుగారంటారు. ఆయన దగ్గరుండే శాంపిల్ మందుల్తో కొన్ని కట్టి రోగాల్ని నయం చేశారట. ఆయన అదృష్టవంతుడే మరి! సతీమణి సరోజ, ఏకైక సంతానం రాజాలతో మంచి మనిషన్న పేరుతో మూర్తిగారి జీవితం సాగిపోతోంది.

టూర్ నించి రావటం, పాపం బట్టలు మార్చుకొని పెరటి తోటలో ప్రవేశిస్తారాయన. భార్యా భర్తల కలహ ప్రశ్నలు కూడా అక్కడే! ఆయన అన్ని రకాల విత్తనాల్ని పోస్టులో తెప్పించి, యేడాది పొడుగునా అన్ని రకాల కాయలూ కాయిస్తుంటారు. ఆయన పంచి పెట్టే మందులు, కూరగాయలు తినని వారుండరు ఆ లొకాలిటీలో.

"బాబోయ్! నన్ను కొట్టకరోయ్! అమ్మో చచ్చ

పోయా..." పెద్దగా కేకలు వినిపించాయ్ ఆయనకి యింటి వెనకవైపు నించి.

మూర్తిగారి దయార్ద్ర హృదయం అలాంటి విషాద ఘట్టం తాకిడికి తట్టుకోలేదు. మనిషిని మనిషి ప్రేమించాలనేది ఆయన నమ్మిన సిద్ధాంతం. కరడు కట్టిన కసాయి హృదయాలంటే పరమ అసహ్యం కూడా.

"లంజకొడకా! చావు! నా పీడా యిరగడవుతాది..." యింకా అసభ్యకరమైన బూతులు తిడుతూ గొడ్డును బాదినట్లు బాదుతున్నాడు ఆ మగవాడు. బచ్చలి ఆకుల బాస్కెట్‌ని తోటలోనే వదిలి గబగబా లోపలికి వచ్చారు.

"సరూ, సరూ..." కంగారుగా పిలిచారు.

"యేంటండీ, యేమయిందీ? యేమిటా కంగారు?.." సంగతేమిటో తెలియని సరోజ కలుపుతున్న మినప్పిండి అలాగే వదిలి హాల్లోకొచ్చింది. కనుబొమలు ముడేసి ప్రశ్నించింది విషయ మేమిటని.

"సరూ, యెవరది వెనకాల? పాపం. అలా గోల పెడుతున్నా వదలకుండా చావ బాదుతున్నాడు"

"సరిపోయింది. యింత మాత్రానికేనా యేదో పెద్ద కొంపలంటుకు పోతున్నట్టు కేకేశారు. హడలగొట్టి చంపారు కదుటండీ!"

"సరూ, ఆ దృశ్యం నీ కంత తేలిగ్గా కనపడిందా?


అందానికీ, మన్నికకూ

రోజా




బనియన్లనే వాడండి




Phone { Office : 22168 / Resi. : 32518 }


Grams : "PALASIRAMA"

"SVF" ఎలెక్ట్రికల్ మోటారులు "SVF" సెంట్రిఫ్యూగల్ పంపులు

స్లైడ్ రీల్స్ మరియు W-1 స్ప్లిట్ పుల్లీస్




మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను, అతి సులువుగా సరఫరా చేయగలదు



: వివరములకు :

SRI VENKATESA FOUNDRY
6/152, Patel Road,
COIMBATORE-641009.

Sales Branch :
SRI VENKATESA FOUNDRY
12-A, Thambu Chetty St., Madras-600001
54, Perumal Koil St., TIRUPUR-638604.

## శుభవార్త
## "ఎస్" బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్సు ఎ. హబీబుర్ రహమాన్ అండ్ సన్సు గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాదు అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనముకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్‌ఫైర్) స్వీడన్, బెల్జియమ్, సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాల లోకూడా వీటిని ప్రవేశపెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టెవంటి పాకెట్‌లో కొత్త రూపు, అందచందాలుకూడా ఏర్పడ్డాయి.

అద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపుఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.


అంటే, సాటి ఆడదానిపై కనీసం సానుభూతి కూడా లేదా నీకు?'' భర్త ఎందుకంత పరుషంగా మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు ఆమెకి.

"అదేంటండీ! మీరు వినటం క్రొత్తగాని. ఈ గోల నాకు ప్రతిరోజూ మామూలే. ఇక యిందులో నాకు క్రొత్త యేముంటుంది? అయినా ఆ కాపరు జనంలో అలాంటి విషయాలు అతి సామాన్యం. దాని గురించి మీరు పూరికే యిదయిపోవటం యేం బాగాలేదు. సరి. సరి. ఇకలే నా పిండి చెయ్యి యెండి పోతోంది. వెళ్ళి ఆ బచ్చలి ఆకు కోలా పట్రండి, మజ్జిగ పులుసులో పారేస్తా,'' సమాధానం కోసం యెదురు చూడకుండా వంటిట్లోకి వెళ్ళిపోయింది సరోజ.

మూర్తిగారికి కాని తోటపని చేయ బుద్ధి వేయలేదు. ఆఫీస్ రూమ్‌లోకి పోయి కూర్చున్నారు. తలనిండా అనేక రకాల ఆలోచనలు.

భార్యాభర్తల మధ్య తను జోక్యం కలిగించుకోవటం అంత మంచిది కాదు. ఒకవేళ తనని వాడు నిర్లక్ష్యం చేసి తూలనాడితే అప్పుడు మరో రకం వ్యథ. ఏమీ చేయకుండా వూరుకుంటే అది మరీ తప్పు ఆయన సిద్ధాంతాల ప్రకారం చూస్తే. యేం చేయాలో పాలుపోక ఆయన మనసు పలువిధాలైన దార్లన్నీ వెదుకుతోంది. ఇదంతా యిందాకటి గొడవ గురించే!

చాలా సేపు ఆలోచించిన తర్వాత ఓ నిర్ణయానికి వచ్చారాయన.

* * *

"దండాలు బాబుగారూ. తమరు రమ్మన్నారని యెంకడు సెప్పేడు బాబూ. తమరు నడుం పోటుకి పోయిన్నారిచ్చిన మందు కానా బాగా పనిసేసింది డాక్ట్రు బాబూ!''

మూర్తిగారు తల పైకెత్తి చూశారు.

యెదురుగా చేతులు కట్టుకుని ఓ కండలు తిరిగిన శాల్తీ, సంస్కారం లేక రాగి రంగును రంగరించుకున్న గిరజాల జుత్తు, ముఖానికి ఒకింత క్రౌర్యాన్ని కూడ బెట్టిన గుబురు మీసాలు. అతనిలో మూర్తిగారికి ఓ రకమైన అమాయకత్వం, చాలా మందిలో లోపించిన మానవత్వ కనిపించాయ్.

"నీ పేరు......"

"రాములు బాబూ"

"కూర్చో రాములూ!" పీట చూపించారు మూర్తి గారు. వూహించని గౌరవానికి ఉబ్బి తబ్బిబ్బయిన రాములు ఆయన బలవంతం మీద యెదురుగా కూర్చున్నాడు.

"రాములూ, నువ్వు యేం పని చేస్తుంటావ్?" మూర్తిగారి ప్రశ్న. అలా ఎందుకడుగుతున్నారో అర్థం కాలేదు రాములుకి.

"మన కాలవ జట్టులో బత్తాలు గట్టా మోత్తానండి బాబూ!"

"యెంత సంపాదిస్తావ్ రోజుకి?" వుచితంగా వైద్యం చేసే ఆయనకి తన సంపాదన గురించి వివరాలెందుకని అనిపించినా రాములు సమాధానం చెప్పేడు.

"రోజు కింతని కాదు బాబూ. పనిని బట్టి వొత్తాది. నెల కాడి కెలా లేదన్నా రెండొందలకి చచ్చుండదు మాదయ వొళ్ళు."

"మరి నీ కది సరిపోతుందా నెల పొడుపునా?"

ఈ ప్రశ్నకి రాములు కొంచెం అదిరి పడ్డాడు. తాగుడు లాంటి చెడ్డ అలవాట్ల గురించి ఆయన వుద్దేశ్యం అని కని పెట్టేడు.

"భగమంతుడి దయవొల్ల సరిపోతాంది బాబూ. నాకే చెడ్డ అలవాట్లూ లేవు గానీండి ఈ సుట్టని వద లేనండి. నా రెక్కల్లో బలముంటే కాటి కెళ్ళేదాకా కట్టపడతానండి డాక్టరు బాబూ." తల వొంచుకునే చెప్పాడిదంతా.

కష్టపడి పని చెయ్యాలన్న అతని దీక్ష మూర్తి గారికి సంతోషాన్ని కల్గించింది.


"రాములూ! ఓ మాటడుగుతాను చెబుతావా?"

"శల వియ్యండి బాబుగారూ." అతని వినయం మాటల రూపం దాల్చినట్లుంది.

"చూడు రాములూ. యిది నీ స్వంత విషయం అయినా నా మనసుకు కొంత బాధ కలిగి జోక్యం కల్పించుకుంటున్నాను......"

"బాబూ! నా మంచిని కోరే మీ కెందుకింత ఆలోచన. సెప్పండి బాబూ! నా తప్పుంటే దిద్దండి."

(6)





రాములు భరోసా యిచ్చాక మూర్తిగారికి నమ్మకం బాగా కుదిరింది తన ప్రయత్నం ఫలించొచ్చని.

"రాములూ, యిందాక నీ భార్యనలా కొట్టటం చాలా తప్పు. మాటల్తో మంచిగా..." మా. అక్రోశం జరకటం మొదలు పెట్టేడు మూర్తి గారు.


"బాబుగారూ! యెంత తెచ్చినా సంసారానికి యెదుగూ, బొదుగూ లేకపోతే కట్టపడినోడి కెట్టాగుంటాది బాబూ? దానిపన్లో కల్లమని లేనండి. తెచ్చిన కూలీ పిల్ల పెంకల్లా ఖర్చు చేసేస్తాదండి. సిల్లర తిండికి బియ్యపు గింజలు కొల్చి యిచ్చేత్తాదండి. రోజుకో సిన్మా కెల్లిపోద్దండి. పిల్లల్ని సేత సాకాలండి. పేనం యిడిగి సచ్చేడల్లా అట్టా కొట్టి..." యిక అతనికి మాటలు రాలేదు. కాని మూర్తి గారికి విషయం అర్థం కావటానికి అతనిచ్చిన వివరాలు చాలు.

"రాములూ! ఒక్క మాట చెప్తాను విను. మానవులంతా ఒక్కలా వుండరు. ఒక్కసారే అందరికీ జ్ఞానోదయం అవ్వదు. నువ్వు చేస్తున్న శ్రమం వృధా చేస్తున్నదని నీ బాధ. అందుకనే చితక గొడుతున్నావ్. యెన్నాళ్ళనుంచి యిలా జరుగుతోంది?"

# "SELEKT"
## MOTORS & PUMPS



FOR :— EFFICIANCY, ECONOMY AND TROUBLE FREE SERVICE.



——— *Manufactured by* :———

**CHITRA INDUSTRIES**
COIMBATORE: 641005.
Grams : 'SELECT PUMP' Phone: 24548

———: సేల్స్ బ్రాంచ్ :———

## చిత్రా ఇండస్ట్రీస్
5-1-446, రాణిగంజ్,
సికిందరాబాద్-3, (ఎ.పి.) ఫోన్ : 77826.

డిస్ట్రిబ్యూటర్స్:-
## లక్ష్మీ ఏజెన్సీస్
రాణిగంజ్ : : సికిందరాబాద్-3.


"దగ్గర దగ్గర పది సవత్సరాలున్నాయండి." అన్సర్ టుది పాయింట్ అన్నట్లు రాములు జవాబు!

"కొట్టి, ఆమెను సరి దిద్దాలని నీ వుద్దేశ్యం. అమెందు మీద నీకు నమ్మకం. మరి అలా నువ్వు చెయ్యగలిగేవా? ఆమెలో మార్పును తీసుక రాగలిగావా? అలా చేసి నందువలన నీకూ సుఖం లేదు. అలాంటి వాళ్ళు 'మూర్ఖులు' రాములూ! వాళ్ళకి లాలనగా చెప్పి మార్చాలి దానికి ఓర్పుని అలవర్చుకో మొదట. నే నేదో నీతులు చెప్తున్నానని అనుకోకు. నాకు తోచిన మార్గం నీ మంచి కోరే వ్యక్తిగా చెప్తున్నానంతే."

"ఆవేశం మనిషిలో పశుత్వాన్ని ప్రవేశ పెడుతుంది. అప్పుడే నువ్వలా ఒళ్ళు తెలియకుండా బాద బాదుతున్నావ్ నీ భార్యని. కాని, రాములూ, పశుత్వం ద్వారా మానవత్వాన్ని ప్రవేశ పెట్టాలనుకోవటం, శుద్ధ భ్రమ. నా మాట విని సౌమ్యంగా, ఆదరంగా ప్రవర్తించితే నీ సంసారం బాగుపడుతుంది."

"చిత్తం బాబయ్యా! మీరు సెప్పినట్టే సేస్తా." రాములు చేతులు జోడించి నమస్కరించి వెళ్ళిపోయాడు. మనసు తేలికయినట్లనిపించింది మూర్తిగారికి.

♦ ♦ ♦

"ఏమండీ! రాత్రి అనగా పోయాడు బాబు ఇప్పటి దాకా రాలేదు. ఎక్కడున్నాడో ఏమో..." సరోజ పదేళ్ళ ఒక్కగానొక్క కొడుకు గురించి కంగారుగా ప్రాధేయపడుతోంది.

"ఇప్పటివరకు నాకు తెలియకుండా దాచావ్ నిజాన్ని. చిన్న దొంగతనాల అలవాటుని చేతులారా నేర్పావ్. నేను యింటి దగ్గరుండే రోజుల్లో యివేమీ తెలియకుండా దాచావ్. ఈనాడు వాడు పంద రూపాయలు దొంగతనం చేసే స్థితికి కూడా వచ్చాడంటే అందుకు కారణం నువ్వు. అంత గొప్ప పుత్ర రత్నం కోసం నేనేమో వీధుల వెంబడి తిరగాలి. వాడెక్కడెక్కడ ప్రాకెట్టు ఆడతాడో వెదకాలి. పేకాట కొంపల్లో వాకబు చేయాలి! అలాంటివాడు లేకపోతే నువ్వు అల్లల్లాడిపోతావ్!! కాని నేను మాత్రం యేమీ అనను." మూర్తిగారు అక్కడ్నుంచి లేచి ఆఫీస్ రూమ్లోకి వెళ్ళిపోయారు. పాపం! సరోజ అలా కంట తడి పెట్టుకుని అక్కడే కూలబడిపోయింది.

ఎన్నో గంటలసేపు వాళ్ళిద్దరూ వేరు వేరు గదుల్లో బాధతో గడిపారు. ఇదంతా చూస్తున్న సూర్యుడు అలిసిపోయి అస్తమించాడు. వాళ్ళ గొడవ రాత్రి చూడవయ్యా అని చెప్పి చంద్రయ్యని పంపించాడు!

♦ ♦ ♦

"బాబుగారూ!" రాములు పిలిచాడు.

"బాబుగారూ! మీరేమీ అనకండి చిన్న బాబుగార్ని తీసుకొస్తా."

"అలాగే కాని తీసుకురా వాడిని." మూర్తిగారు కష్టం మీద దుఃఖాన్ని మ్రింగి, ఆ మాటల్ని పలుక గలిగారు.

వీధి గుమ్మం దగ్గర నిలబడి వున్న బాబుని వెంట తీసుకొచ్చేడు రాములు. ఈ మాటలు సందడికి సరోజ కూడా అక్కడికి వొచ్చింది.

"ఎక్కడ కనిపించాడు నీకు?" మూర్తిగారి సూటి ప్రశ్న.


రాములు సమాధానం కోసం వెదుకుతున్నాడు.

"రాములూ! చిన్న బాబుగారి మీద ప్రేమ కొద్దీ వాడి తప్పుల్ని కప్పటానికి వంటి సాకులకోసం నువ్వు వాలిస్తున్నావ్. కాని, అది వృధా ప్రయాస. అల్లా చనువు చేసి వాడ్ని కన్న తల్లి యిన్నాళ్ళూ చేతులారా పాడు చేసింది."

మూర్తిగారి ముఖం చూసేసరికి రాములుకి, సరోజకి భయం వేసింది. మును పెన్నడూ చూడని అగ్ని రేఖలు అలముకున్న ఆయన ముఖం భయంకరంగా మారింది. మనిషి ఆవేశంతో వూగి పోతున్నారు. ఒక్క వుదుటన బాబు చేయి పట్టుకున్నారాయన. రాముల్ని, సరోజని తోసేసి, బాబుని తన గదిలో పెట్టుకుని తలుపులేసేసు కున్నారు.

లోపల్నించి వినపడుతున్న కేకలకి జడిసిపోయి సరోజ, రాములు తలుపులు బాదేరు. కొంతసేపటికి గదిలోంచి కేకలు వినపడటం మానేశాయ్. ఆ నిశ్శబ్దానికి మూర్తిగారి భార్య బెంబేలెత్తిపోయింది.

మూర్తిగారు తలుపులు తెరుచుకుని, బయటికి చరచరా నడిచి వెళ్ళిపోయారు. రక్తపు మడుగుల్లో స్పృహ తప్పి పడివున్న కొడుకుని చూసి బావురుమంది సరోజ. వీధిలోకి వెళ్ళిపోయేటప్పుడు ఎదురుగా నిల్చున్న రాములు ముఖంలోకి చూడటానికి ముఖం చెల్లలేదు మూర్తిగారికి — అంతకుముందు రోజు ఆయన రాములుకి చేసిన బోధ అందుక్కారణం.




"మాయా మశ్చీంద్ర"
(ఈస్ట్‌మన్ కలర్)

క్షీరసాగర మథనంలో లభించిన అమృతాన్ని శ్రీ మహావిష్ణువు జగన్మోహిని రూపం ధరించి దానవులను మోసగించి, దేవతలకు పంచుతాడు. ఆ సంగతి నారదుని వలన విని శంకరుడు విష్ణువును చులకనగా మాట్లాడుతాడు. మోహిని మాయాజాలం జితేంద్రియుడైన తన చెంత చెల్లదని పలుకుతాడు.

అరణ్యంలో ఒక అపురూపలావణ్యవతియైన సుందరిని కొందరు దుష్టులు బలాత్కరిస్తారు. ఆమె శంకరుని సహాయం కోసం ప్రార్థిస్తుంది. శంకరుడు ప్రత్యక్షమై ఆ దుర్మార్గుల్ని తరిమి వేస్తాడు. ఆ సుందరి అందచందాలకు పరవశుడై తనను పెండ్లాడమని ప్రాధేయపడతాడు. మహా విష్ణువు నిజరూపం ధరించి శంకరుని చంచలత్వానికి పరిహసిస్తాడు. ఇదంతా విష్ణుమాయగా గ్రహించిన శంకరుడు తన భంగపాటుకు ప్రతీకారం చేస్తానని శపథం చేస్తాడు.

దానవులను వంచించుటకూ, శంకరుని మతులు గొల్పుటకు విష్ణువు మోహినీ రూపం ధరించినందుకు లక్ష్మీదేవి సృష్టిలో స్త్రీ శక్తియే అధికమని వాదిస్తుంది. స్త్రీ పురుషులలో ఎవరు అధికులో నిర్ణయించుకొనుటకు భూలోకవాసులకు ముక్తిమార్గం ప్రబోధించుటకూ అవతారం ధరించమని నారదుడు ప్రార్థిస్తాడు. మహావిష్ణువు మచ్ఛీంద్ర నాథుడుగా అవతరించి తారకనామ స్మరణే ధన్యోపాయమని ప్రబోధిస్తూ సర్వసంగపరిత్యాగియై సంచరిస్తూ వుంటాడు. భక్తుల కోరికలు తీరుస్తూ వుంటాడు. మచ్ఛీంద్రుని విభూతి మహిమ వలన శంకర్ గోరఖ్ గా అవతరించి మశ్చీంద్రునకు శిష్యుడౌతాడు.